గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.రాజశేఖర్ రెడ్డి

సి.ఎం.ఎ.నెంబరు.361/2015

తీర్పు:

ప్రతివాదులు/డిఫెండెంట్లు లేక వారి హక్కుకోరు వారు లేక వారి బదులు డైరెక్టర్లు లాగున వ్యవహరించు వారు, వాటాదారులు లేక కార్యనిర్వాహకులు లేక పిటిషనరు నెంబరు.1 కంపెనీ యొక్క అధీకృత ప్రతినిధులు లేక పిటిషనరు కంపెనీ డైరెక్టర్ల బోర్డు అసాధారణ సర్వ సభ్య సమావేశము లేక సంవత్సరిక సర్వసభ్య సమావేశము మొదలగు చట్టపరమైన సమావేశములకుపిలువు నిచ్చుట, హాజరగుటలేక ఇతర రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వములు ఏ ఇతర రెవెన్యూ లేక ఎక్సైజ్ వంటి ప్రభుత్వ శాఖలకు ఎటువంటి నివేదికలు ఇచ్చుట లేక ప్రత్యుత్తరములు నిర్వహించుట లేక పిటిషనరు నెంబరు.1 కంపెనీ పేరు మీద, బ్యాంకు ఖాతా తెరచుట మరియు నిర్వహించుట వంటి వాటి నుండి వారిని తాత్కాలికంగా నిషేధించుటకు కోరిన, పిటిషనర్లు/వాదులకు, ఉత్తర్వు నిచ్చుటకు, ఓ.ఎస్.నెంబరు.795/2013 నందలి ఐ.ఏ.నెం.2748/2013 లో తిరస్కరించిన XXIV అదనపు ప్రధాన జిల్లా జడ్జి, సిటీ సివిల్ కోర్టు యొక్క తేది.26-09-2014 ఉత్తర్వుకు వ్యతిరేకంగా ప్రస్తుత అప్పీలు దాఖలైనది.

ప్రాధమికంగా కేసు, అనుకూలత యొక్క సమతుల్యతలనుమరియు పూరించలేని నష్టమును, పరిగణించకుండా విచారణ కోర్టు ఇ.ఎక్స్. ఎస్.పి.1 నుండి పి-12 మరియు ఆర్-1నుండి ఆర్ 24లను గుర్తించెననియు, మరియు కేవలం సాక్ష్య పత్రముల ఆధారంగా నిషేధ ఉత్తర్వును ఇచ్చుటకు తిరస్కరించెననియు మరియు అప్పీలుదారుని యొక్క విద్యావంతులైన న్యాయవాది నివేదించెను.అనుకూలత యొక్క సమతుల్యతకు సంబంధించి కూడా, విచారణ కోర్టు ఏ కారణములను ఇవ్వలేదు. ఇరు కక్షిదారుల ప్రమాణ పత్రములోని వాదనలను ఉదహరించుట తప్ప, పిటిషనరు పక్షములో ప్రాధమికంగా కేసు ఉన్నదా అని పరిశీలించుటలో, విచారణ కోర్టు విఫలమైనదని, కూడా ఆయనని నివేదించెను.దల్పత్ కుమార్ మరియు ఇంకొకరు

మరియు ప్రహ్లాద్ సింగ్ మరియు ఇతరులు(1) కేసులు'ప్రాథమికంగా హక్కు మూలం'తో ప్రాథమికంగా కేసు అనుపదంతో సంకులత పడరాదు, దానిని, సుప్రీం కోర్టు నిర్ణయించినట్లుగా కోర్టులో సాక్ష్యముపై నిర్ధారింపబడవలెను.

అసలు ప్రమోటర్ల నుండి వారు వాటాలు కొన్నట్లుగా వారి కేసు అయినప్పటికీ, కానీ, తదుపరి ఉత్తర ప్రత్యుత్తరములు లేవనియు, దానిననుసరించి వారు వ్యవహరించలేదని మరొక వైపు ప్రతివాదుల విద్యావంతులైన న్యాయవాది నివేదించెను. ఎక్సైజ్ శాఖతో మరియు ఇతర ప్రభుత్వ శాఖలతో ప్రతివాదులు ఉత్తర ప్రత్యుత్తరములు నిర్వహించు చూన్నారనియు మరియు లైసెన్సు ఫీజు పునరుద్ధరణ కొరకు 6 కోట్ల రూపాయలు కూడా చెల్లించినట్లు కూడా, విద్యావంతులైన న్యాయవాది నివేదించెను.

అందువలన, ఉత్తర ప్రత్యుత్తరములు పైన పేర్కొన్న ఆధారంగా, పిటిషనర్ల పక్షమున నిరోధ ఉత్తర్వు ఇచ్చుటకు విచారణ కోర్టు తిరస్కరించెను. ప్రస్తుత కేసులో, క్రింది కోర్టు ఉత్తర్వు 37 పేజీల వరకు ఉన్నప్పటికీ, ప్రస్తుత కేసులోని వాస్తవములను సూచన లేకుండా విచారణ కోర్టు వాదనలను మరియు అభ్యర్థనను మాత్రమే ఉదహరించెను మరియు తీర్పులను మరియు సివిల్ ప్రొసీజర్ కోర్టు, సెక్షన్ 9 గురించి కూడా చర్చించెను.కొనసాగింపుగా, ఉత్తర్వులోని పేరా 15లో ఎక్జిబిట్లు పి.1 నుండి పి.12 మరియు ఆర్.1 మరియు ఆర్.24 సాక్ష్య పత్రములను మాత్రమే సూచించుచూ, సాక్ష్య పత్రములపై సరియైన పరిశీలనలు ఇవ్వకుండానే ఐ.ఎ.ను కొట్టివేసెను. ఇది క్రింది కోర్టు యొక్క ఆలోచనా వినియోగలేమినితెలియపర్చును.

పేరా 5లో, సుప్రీం కోర్టు *(పైన పేర్కొన్న) దల్పత్* కుమార్స్ కేసులో ఈ క్రింది విధంగానిర్ణయించినది;

> "5. అనుకూలత యొక్క సమతూల్యత, నిషేధా ఉత్తర్వు అనుమతించు పక్షములో ఉండవలేననుడి మూడవ షరతు కూడా.
>
> నిషేధోత్తర్వుఇచ్చుట లేక తిరస్కరించుట అనునది, అమలు చేయునప్పుడు, నిషేధోత్తర్వు తిరస్కరించి నట్లయితే, కక్షిదారులకు జరుగ గల గణనీయ హాని లేక నష్టముల మేరకు కనుగొనుటకు, కోర్టు, వివేకముతో కూడిన న్యాయపూరిత వివేచనను వినియోగించవలెను, దాని

వలన ఎదిరి కక్షిదారునను నిషేధత్తర్వు ఇచ్చినట్లైతే జరుగబోవు దానిని సరిపోల్చవలెను.

పోటీ పడుచున్న అవకాశము లేక సంభావ్యత వలన జరుగగల నష్టమును సరితూకంవేసిన మీదట మరియు దావా పెండింగులో ఉండగా అంశములోని విషయమును యధాస్థితిలో ఉంచవలెనని కనుక కోర్టు పరిగణించినట్లయితే నిషేధోత్తర్వు జారీ చేయబడవలెను.అందువలన, దావా పెండింగులో ఉండగా, మధ్య కాలమునకు మధ్యంతర నిషేధోత్తర్వును ఇచ్చుట లేక తిరస్కరించుటలో, కోర్టు, వివేకముతోకూడు న్యాయ వివేచనను వినియోగించవలెను."

పైన పేర్కొన్న దృష్ట్యా,XXIV అదనపు ప్రధాన జడ్జి సిటీ సివిల్ కోర్టు, ఓ.ఎస్.నెం.795/2013 లోని ఐ.ఎ.నెం.2748/2013లో తేది.26-09-2014న జారీ చేసిన ఉత్తర్వు రద్దు చేయబడినది మరియు ఇరు కక్షిదారులు ప్రవేశ పెట్టిన సాక్ష్య పత్రములను తిరిగి పరిశీలించుట కొరకు మరియు దానిని న్యాయ ప్రకారం పరిష్కరించుటకు క్రింది కోర్టునకు వివాదాంశమువెనుకకుత్రిప్పి పంపబడినది.

ఆ ప్రకారంగా, సి.ఎం.ఏ. అనుకూలంగాస్వీకరించబడినది.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.ఇతర పిటిషన్లుఏవైనా ఈ అప్పీలులో పెండింగ్‌లో ఉన్నట్లయితే అవి ముగించబడినవి.

ఎ.రాజ శేఖర్ రెడ్డి, న్యాయమూర్తి

తేదీ.04-12-2015

టి.కె.

[1] ఏఐఆర్ 1993 ఎస్సి 276